# బీఆర్ఎస్‌తో సమగ్రాభివృద్ధి

- ఎంపీపీ వంగ కరుణ, జడ్పీటీసీ విజయ

గంభీరావుపేట, అక్టోబర్ 28: మండలాన్ని పదేండ్లలో సమగ్రాభివృద్ధి చేసిన అభివృద్ధి ప్రదాత మంత్రి కేటీఆర్‌కు తిరిగి పట్టం కడదామని ఎంపీపీ వంగ కరుణ, జడ్పీటీసీ కొమిరిశెట్టి విజయ తెలిపారు. మండలంలోని సముద్రలింగాపూర్, రాజేశ్వర్‌రావునగర్, గోరంటాల, ముస్తఫానగర్ గ్రామాల్లో శనివారం నిర్వహించిన ఇంటింటా ప్రచార కార్యక్రమంలో ఎంపీపీ, జడ్పీటీసీ పాల్గొన్నారు. సంక్షేమ పథకాలు, కొత్త మ్యానిఫెస్టోను ఓటర్లకు వివరిస్తూ కేటీఆర్‌కు మద్దతుగా ఓట్లను అభ్యర్థించారు. కారు గుర్తుపై ఓటు వేసి ముఖ్యమంత్రి కేసీఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రిగా చేసుకుందామని ఓటర్లకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పాపగారి వెంకటస్వామిగౌడ్, సర్పంచ్‌ల ఫోరం మండలాధ్యక్షుడు మోతె రాజిరెడ్డి, సర్పంచులు కొలుముల అంజమ్మ, పావని, బాలరాజు, ఎంపీటీసీ ఎర్ర అంజిరెడ్డి, ఆర్బీఎస్ చైర్మన్ రాజేందర్, ఏఎంసీ చైర్మన్ కొత్తింటి హన్మంతరెడ్డి, వైస్ చైర్మన్ గోగు లింగంయాదవ్, సింగిల్ విండో వైస్ చైర్మన్ ఎర్ర రామాంజగౌడ్, నేతలు కొమిరిశెట్టి లక్ష్మణ్, వంగ సురేందర్‌రెడ్డి, లింగన్నగారి దయాకర్‌రావు, కమ్మరి రాజారాం, గంధ్యాడపు రాజు, కొలుముల బాల్‌రెడ్డి, సురేందర్, లక్ష్మీనారాయణ, ఎర్ర ఎల్లాగౌడ్, తదితరులు ఉన్నారు.

**బీఆర్ఎస్ ముమ్మర ప్రచారం**

ఎల్లారెడ్డిపేట, అక్టోబర్ 28: మండల కేంద్రంతోపాటు పలు గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఎన్నికల ప్రచారం చేశారు. గుండారం, తిమ్మాపూర్, బాకుర్‌పల్లిలో ఇంటింటా బీఆర్ఎస్ మ్యానిఫెస్టోపై వివరించారు. ప్రతిపక్షాల మాయలో పడి ఓటును వృథా చేయవద్దని పిలుపునిచ్చారు. ఇక్కడ జడ్పీటీసీ చీటి లక్ష్మణ్‌రావు, ఎంపీపీ పిల్లి రేణుక, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వర్స కృష్ణహరి, పీఏసీఎస్ చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

**భారీ మెజార్టీతో గెలిపించాలి**

ఇల్లంతకుంట, అక్టోబర్ 28 : ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ నాయకులు శనివారం ప్రచారం చేశారు. మండల కేంద్రంతోపాటు పొత్తూరు, వెంకట్రావుపల్లి గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యేగా రసమయి బాలకిషన్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్రంలో బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాతే అభివృద్ధి జరిగి, ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. 50 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ పరిపాలన చేసింది కాని ఎక్కడ అభివృద్ధి జాడ కనబడలేదని ఆరోపించారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత సాగునీరు, 24 గంటల విద్యుత్తు, రోడ్లు, బ్రిడ్జిలు సౌకర్యవంతంగా మారాయన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చే రాష్ట్రం చీకటి మయం అవుతుందని ప్రజలు గుర్తించి అభివృద్ధి చేసిన బీఆర్ఎస్ పార్టీకి అధిక మెజార్టీ అందించి గెలిపించాలని కోరారు. మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ మూడోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ మామిడి సంజీవ్, ఏఎంసీ వైస్ చైర్మన్ ఎంఢ్ర చందన్, సర్పంచులు సిద్దం శ్రీనివాస్, కూనబోయిన భాగ్యలక్ష్మి, మంద సుశీల, ఎంపీటీసీ ఒగ్గు నర్సయ్య, ఉప సర్పంచ్ సాదుల్, నాయకులు కూనబోయిన బాలరాజు, ఉస్మాన్, భాస్కర్, రాములు, శ్రీనివాస్, శంకర్, తిరుపతి, శ్రీనివాస్ రెడ్డి, శేఖర్ మధు, తదితరులు ఉన్నారు.



ఎల్లారెడ్డిపేట : ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



ఇల్లంతకుంట : పొత్తూరులో కారు గుర్తుకు ఓటేయాలని ప్రచారం చేస్తున్న సర్పంచ్ శ్రీనివాస్, నాయకులు



గంభీరావుపేట: గోరంటాలలో ఓటు అభ్యర్థిస్తున్న ఎంపీపీ, జడ్పీటీసీ, నేతలు



ఇల్లంతకుంట : మండల కేంద్రంలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

## కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి

- పోతుగల్ సహకార సంఘం చైర్మన్ తన్నీరు బాపురావు

ముస్తాబాద్, అక్టోబర్ 28: రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోను విక్రయించి మద్దతు ధర పొందాలని పోతుగల్ సహకార సంఘం చైర్మన్ తన్నీరు బాపురావు సూచించారు. సహకార సంఘం పరిధిలోని ఆవునూర్, కొండాపూర్, రామలక్ష్మణులపల్లె, తుర్కపల్లి, గూడూర్, మద్దికుంట, గన్నెవానిపల్లె, పోతుగల్, బందనకల్, తెర్లుమద్ది గ్రామాల్లో ధాన్యం కొనుగోలు ప్రక్రియ జరుగనున్నట్లు ఆయన తెలిపారు. సేవాలాల్‌తండా గ్రామ రైతులు పోతుగల్ సహకార సంఘం ద్వారా కొనుగోలు చేయాలని సంఘం చైర్మన్‌ను విన్నవించినట్లు తెలిపారు. గత వర్షాకాలంలో తొమ్మిది కొనుగోలు కేంద్రాల నుంచి లక్షా ఐదువేల క్వింటాళ్లు కొనుగోలు చేసినట్లు పేర్కొన్నారు. ఈ సారి మరింత ఎక్కువ ధాన్యం వచ్చే ఆవకాశాలు ఉన్నాయన్నారు. ధాన్యంలో 17 శాతంలోపు తేమ ఉండేలా చూసుకోవాలని సూచించారు. ప్రభుత్వ మద్దతు ధర క్వింటాళ్లకు రూ.2,203 ఉన్నట్లు తెలిపారు. మండలంలో 23 గ్రామాలు ఉండగా 10 గ్రామాల్లో పోతుగల్ సహకార సంఘం ద్వారా కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## రేవతి నక్షత్రం సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు

వేములవాడ టౌన్, అక్టోబర్ 28 : రేవతి నక్షత్రం సందర్భంగా శనివారం రాజన్న ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం ఆలయ స్థానాచార్యులు అప్పాల బీమాశంకర్ ఆధ్వర్యంలో అర్చకులు శ్రీరాజరాజేశ్వర స్వామి వారికి మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహించారు. రాజన్న అనుబంధ దేవాలయమైన శ్రీ అనంత పద్మనాభ స్వామివారికి పంచోపనిషత్తుల ద్వారా అభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ వేద పండితులు, అర్చకులు పాల్గొన్నారు.

## గొర్రెల కాపరిపై ఎలుగుబంటి దాడి

ఎల్లారెడ్డిపేట, అక్టోబర్ 28: గుంటపల్లి చెరువు తండాకు చెందిన ఓ గొర్రెల కాపరిపై ఎలుగుబంటి దాడి చేయగా తీవ్రగాయాల పాలైన ఘటన శనివారం జరిగింది. గుంటపల్లి చెరువుతండాకు చెందిన గుగులోత్ రవి స్థానిక నర్సరీ వద్ద ఉన్న గుట్టపైకి గొర్రెలను మేతకు తీసుకువెళ్లాడు. అక్కడే ఉన్న ఎలుగుబంటి అకస్మాత్తుగా వెంటపడి దాడి చేసింది. తీవ్రగాయాలపాలైన రవి చెట్టుపైకెక్కి ప్రాణభయంతో కేకలు వేయగా ఎలుగుబంటి పారిపోయింది. తీవ్రగాయాలపాలైన క్షతగాత్రుడిని మండల కేంద్రంలోని అశ్విని హాస్పిటల్‌కు చికిత్స నిమిత్తం తరలించారు.

## ఉపాధ్యాయుడు మోహన్ మృతి విద్యా వ్యవస్థకు తీరనిలోటు



ఉపాధ్యాయుడు మోహన్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయ సంఘాల నాయకులు

వీర్నపల్లి, అక్టోబర్ 28: తెలంగాణ ట్రైబల్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, ఉపాధ్యాయుడు మోహన్ మృతి విద్యా వ్యవస్థకు తీరనిలోటని ఎంఈవో దూస రఘుపతి పేర్కొన్నారు. మండలంలోని రంగంపేటలో టీఎస్‌టీటీఎఫ్ ఆధ్వర్యంలో మోహన్ సంతాప సభ నిర్వహించారు. మోహన్ చిత్రపటానికి పూలమాల పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా విద్యా రంగంలో మోహన్ చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఇక్కడ సర్పంచ్ నందగిరి లింగం, ఎంపీటీసీలు పంబాల రేణుక, మల్లారపు అరుణ్, కాంప్లెక్స్ హెచ్ఎం శ్రీనివాస్, టీఎస్‌టీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు హజునాయక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శర్మన్‌నాయక్, నేతలు మదన్‌లాల్, రాజునాయక్, మోతీలాల్, రాందాస్, ఉపాధ్యాయ సంఘాల నేతలు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయిలో సత్తాచాటాలి

- జిల్లా యువజన సర్వీసుల, క్రీడా శాఖాధికారి అజ్మీర రాందాస్

తెలంగాణ చౌక్, అక్టోబర్ 28:హైదరాబాద్‌లో జరిగే జాతీయస్థాయి ఆర్చరీ పోటీల్లో జిల్లా క్రీడాకారుడు శివచరణ్ సత్తా చాటాలని జిల్లా యువజన సర్వీసుల, క్రీడా శాఖాధికారి అజ్మీర రాందాస్ పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం జిల్లా కేంద్రంలోని తన కార్యాలయంలో క్రీడాకారుడు శివచరణ్, కోచ్‌లు హరీశ్ యాదవ్, అరవింద్‌ను అభినందించి, మాట్లాడారు. కేంద్రీయ విద్యా సంస్థల ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి ఆర్చరీ బాలబాలికల పోటీల్లో జిల్లా కేంద్రంలోని కేంద్రీయ విద్యాలయానికి చెందిన శివచరణ్ నవంబర్ 2 నుంచి 6 వరకు హైదరాబాద్‌లోని బొల్లారంలో జరిగే జాతీయస్థాయి క్రీడాపోటీల్లో గర్వకారణమని పేర్కొన్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఇక్కడ ఎస్జీఎఫ్ జిల్లా సెక్రటరీ దేవత ప్రభాకర్, పీఈటీ కృష్ణహరి తదితరులు ఉన్నారు.



శివచరణ్‌ను అభినందిస్తున్న జిల్లా క్రీడాశాఖాధికారి రాందాస్, ఎస్జీఎఫ్ సెక్రటరీ ప్రభాకర్

## రెండు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

ఇల్లంతకుంట : అక్టోబర్ 28 : మండలంలోని తిప్పాపూర్ వాగు నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను శనివారం పట్టుకున్నామని ఎస్ఐ సుధాకర్ అన్నారు. ఎస్ఐ మాట్లాడుతూ ఎలాంటి అనుమతి లేకుండా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకుని సీజ్ చేశామన్నారు. ట్రాక్టర్ యజమానులైన తోడేటి సతీశ్, బత్తిని శ్రావణ్‌పై కేసు నమోదు చేశామన్నారు. అక్రమంగా ఇసుక రవాణా చేసినట్లైతే తెలిస్తే డయల్ 100కు సమాచారం ఇవ్వాలని కోరారు. ట్రాక్టర్లను పట్టుకున్న హెడ్ కానిస్టేబుళ్లు సత్యనారాయణ, భూమయ్య, కానిస్టేబుళ్లు శ్రీనివాస్, శ్రీకాంత్‌ను అభినందించారు.

## జగదాంబ సేవా సమితి అన్నదానం



అన్నదానం చేస్తున్న జగదాంబ సేవా సమితి సభ్యులు

సిరిసిల్ల రూరల్, అక్టోబర్ 28 :తంగళ్లపల్లి మండల కేంద్రంలోని జగదాంబ సేవా సమితి ఆధ్వర్యంలో శనివారం అన్నదానం చేశారు. నిర్వహించారు. ఈకార్యక్రమాన్ని ఎంపీపీ పడిగెల మానసరాజు ప్రారంభించారు. ఇక్కడ వార్డు సభ్యులు అంకారపు లక్ష్మివైకుంఠం, అంకారపు మహేశ్, పడిగెల అనిల్, సాయికృష్ణ పాల్గొన్నారు.